70)సాళంగనాట

ప॥ ఆమీదినిజసుఖ మరయలేము। పామరపుచాయలకే భ్రమసితిమయ్యా॥

చ॥ మనసున బాలు దాగి మదియించివున్నయట్టు। ననిచి గిలిగింతకు నవ్వినయట్టు।
యెనసి సంసారసుఖ మిది నిజమునేసుక। తవిహొంది యిందులోనే తడబడేమయ్యా॥

చ॥ బొమ్మలాట నిజమంటా బూచి చూచి మెచ్చినట్టు। తెమ్మగా శివమాడి తా దేవరైనట్టు।
కిమ్ముల యీజన్మమందు కిందుమీదు నేఱక। పమ్మి భోగములనేతెప్పల దేలేమయ్యా॥

చ॥ బాలులు యిసుకగుళ్ళు పస గట్టు కాడినట్టు। వీలి వెఱ్ఱివాడు గంతువేసినయట్టు।
మేలిమి శ్రీవేంకటేశ మిమ్ము గొలువక నేము। కాల మూరకే యిన్నాళ్ళు గడిపితిమయ్యా॥